ప్రకాశం జిల్లా తేది:26.02.2024

స్పందన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ జరిపి సత్వరమే న్యాయం అందేలా చూడాలి:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు

పోలీస్ స్పందన కార్యక్రమంకు 82 ఫిర్యాదులు

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల స్పందన ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారి పోలీసు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ గారు స్వీకరించి వారితో ముఖాముఖీ మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రముగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై ఎస్పీ గారు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన న్యాయం అందించేలా కృషి చెయ్యాలని ఆదేశించారు.

ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేస్తే, వాటిపై చట్టప్రకారం విచారణ జరిపి పరిష్కారం అందించడానికి పోలీసుశాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్ని ఎస్పీ గారు అన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, జాబ్ మోసాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను ఇచ్చినారు.

ఈ రోజు స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...

తనకు తక్కువ ధరలో బంగారం తెప్పించి ఇప్పిస్తామని కనిగిరి మండలానికి చెందిన ఒక మహిళ తనను బాగా నమ్మబలికి తన వద్ద నుండి రూ.8,25,000/-డబ్బులు తీసుకొని బంగారం ఇవ్వకపోగా, తీసుకున్న డబ్బులు అడుగుతుంటే 2 లక్షల రూపాయలు చెల్లించినట్లు, మిగతా డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిందని పెద్ద చెర్లోపల్లి మండలానికి చెందిన ఒక మహిళా ఫిర్యాదు.

తనకు ఆరోగ్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి తాళ్లూరు మండలానికి చెందిన షరీఫ్ అనే వ్యక్తి తన వద్ద నుండి రూ.50,000/- డబ్బులు తీసుకున్నాడని, ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే ఇవ్వడంలేదని ఒంగోలు,సమతానగర్ కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు.

ఈ కార్యక్రమంలో ASP (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి.శ్రీనివాసరావు, ఒంగోలు దిశ డిఎస్పీ CH.శ్రీనివాసరావు, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు






PRAKASAM
POLICE

